ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 12
సంచిక : 76
పేజీలు : 3

గురువారం, అక్టోబర్ 23, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ





## ఉద్యోగాలు రాక

# ఇబ్బందుల్లో యువత

• మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**టీ మీడియా , అక్టోబర్ 22 , సూర్యాపేట :**దేశంలోని అన్ని రాష్ట్రాలలో నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నయీ, ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉద్యోగాలు రాక యువత ఇబ్బందులు పడుతున్నారని, ఇది అందరికీ ఆవేదన కలిగించే విషయమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం అయన సూర్యాపేటలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గడచిన 20 నెలల కాలంలో 70 నుండి 75 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, ఇటీవల గ్రూప్ 1,గ్రూప్ 2 అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడమే కాకుండా ,లైసెన్స్ సర్వేయర్ల కు కూడా నియామక పత్రాలు అందించడం జరిగిందని, అలాగే ప్రైవేటు రంగంలో కూడా ఎక్కువ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని దేశ విదేశాల నుండి పెట్టుబడులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రత్యేకించి సూర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో సింగరేణి కాలరీస్, డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ సహకారంతో హుజూర్నగర్లో ఈ నెల 25న జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు.జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని ,జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇప్పటి వరకు 12,500 మంది ఉద్యోగాల కోసం రిజిస్టర్ చేసుకోగా, ఆన్లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకోనని వారు కూడా జాబ్ మేళాకు రావచ్చు అని చెప్పారు.15000 మందికి పైగానే నిరుద్యోగ యువత జాబ్ మేళాకు రానున్నట్లు జాబ్ మేలాకు వచ్చే వారికోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంత ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులు 5 కాపీల రేజ్యూమ్ తో జాబ్ మేళాకు హాజరుకావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సరోత్తం రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, కొప్పుల వేణారెడ్డి, పోతుల భాస్కర్, చింతల లక్ష్మి నారాయణ రెడ్డి, చకిలం రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలను పూడ్చాలి

• రోడ్డు భద్రత అందరి బాధ్యత

• భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్

**టీ మీడియా , అక్టోబర్ 22 , పాల్వంచ:**జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను పూడ్చాలని దానికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారులపై గుంతలు పూడ్చే బాధ్యత ప్రతి శాఖకూ ఉందన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రావెల్ కట్టర్, వెట్ మిక్స్, మొబైల్ హాట్ మిక్స్ యూనిట్లు వినియోగించి అన్ని రహదారుల గుంతలను పూడ్చాలని ఆదేశించారు. దీనిపై జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షణ వహించాలని, తదుపరి సమీక్షా సమావేశం నాటికి రహదారులపై గుంతలు ఎక్కడా ఉండరాదని స్పష్టంచేశారు.భద్రాచలం పట్టణంలో రహదారులపై మార్కింగ్ లైన్లు వేయడంతో పాటు పాదచారుల పాత్‌వేలు ఏర్పాటు చేయాలని, పాత్‌వేపై దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్ వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని, జైలుశిక్షలు విధించేలా చట్టపరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.అలాగే రవాణా శాఖ అధికారులు మణుగూరులో గిరిజన యువకుల కోసం డ్రైవింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి, వారికి శిక్షణతో పాటు లైసెన్సులు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూలి కొత్తగూడెం పట్టణంలోని పాత బజార్, చిన్న బజార్ ప్రాంతాల్లో పార్కింగ్ సమస్య అధికంగా ఉందని, దీనికి తగిన పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బీ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈ.ఈ. శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విజయలక్ష్మి, డీసీహెచ్ఓ రవిబాబు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధికి పక్కా ప్రణాళిక..

• జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

• జాయింట్ బ్యాంకు ఖాతా ప్రారంభించాలి

**టీ మీడియా , అక్టోబర్ 22 , ఖమ్మం:**తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధికి పక్కా ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మధిర మండలం మహదేవపురం జెడ్పిహెచ్ఎస్, చింతకాని మండలం నాగులవంచ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన పాఠశాలల హెడ్ మాస్టర్ లు వెంటనే పాఠశాల అభివృద్ధి నిర్వహణ కమిటీ పేరిట ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని, దీనికి లీడ్ బ్యాంకు మేనేజర్ అవసరమైన సహకారం అందించాలని అన్నారు. ఖమ్మం సమగ్ర శిక్ష ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ డెమో ప్రాజెక్ట్ స్కూల్ ఎడ్యుకేషన్ పేరిట కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఉపయోగించే విధంగా జాయింట్ బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయాలని అన్నారు. నూతనంగా వచ్చిన 7 కోట్ల 18 లక్షల రూపాయలను డెమో ప్రాజెక్టు స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ బ్యాంక్ అకౌంట్ లో జమ చేసేందుకు ప్లానింగ్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని కలెక్టర్ ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో ఉన్న తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లను సమగ్ర శిక్ష అభియాన్ ప్లానింగ్ కోఆర్డినేటర్, మండల విద్యాశాఖ అధికారులు సంబంధిత పాఠశాలల హెడ్ మాస్టర్ లు అక్టోబర్ నెలలో క్షేత్రస్థాయిలో పర్యటించి స్టడి చేయాలని అన్నారు .అక్టోబర్ 26 నాటికి మొదటి విడత




క్రింద ప్రతి పాఠశాలకు 20 లక్షల రూపాయలు విడుదల చేయాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ బనిగండ్లపాడులో అభివృద్ధి పనులకు అక్టోబర్ 25 న డిప్యూటీ సిఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసే విధంగా అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని కలెక్టర్ ఈఈ ను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా చెక్ పోస్ట్ మూసివేత

**టీ మీడియా , అక్టోబర్ 22 ,అశ్వారావుపేట:**సరిహద్దు రవాణా చెక్ పోస్ట్ ను అధికారులు బుధవారం మూసివేశారు. సరిహద్దు చెక్ పోస్ట్ లను మూసివేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటంతో అదికారులు చెక్ పోస్టు ఖాళీ చేశారు.భారీ కేడ్ లను, నేమ్ బోర్డ్ లను తొలగించారు. 2014 లో ఏర్పాటు చేసిన ఈ చెక్ పోస్ట్ నుండి ప్రభుత్వానికి ప్రతి ఏటా సుమారు రూ.8 కోట్ల వరకు ఆదాయం లభించేది.చెక్ పోస్ట్ లో ప్రయివేట్ వ్యక్తుల ద్వారా అధికారులు అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నట్లు పిర్యాదులు రావటంతో ఏసీబీ అధికారులు కొద్ది రోజుల క్రితం దాడులు

మిగతా 2లో



## కోరిక తీర్చాలని రౌడీ షీటర్ వేధింపులు

# వివాహిత ఆత్మహత్య



**టీ మీడియా, అక్టోబర్ 22 , ఖమ్మం :** ఖమ్మం జిల్లాలో రౌడీషీటర్ ఆగడాలకు ఓ మహిళ బలైంది. తన కోరిక తీర్చాలని కొంతకాలంగా వెంటపడటమే కాకుండా.. రెచ్చిపోయి బలవంతం చేయబోవడంతో మనస్తాపం చెందిన ఆమె ఆత్మహత్యకు పాల్పడింది.వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం పంచాయతీ జగ్యాతండాకు చెందని బోడ సుశీల(28)పై ఆమె ఇంటి ఎదురుగా ఉండే రౌడీ షీటర్ ధరావత్ వినయ్ కొంతకాలంగా కన్నేశాడు. ఆమెను తరచూ వేధింపులకు గురిచేసేవాడు. ఈ క్రమంలో పత్తి తీసేందుకు సుశీల మరో మహిళతో కలిసి సోమవారం నాడు కొణిజర్ల మండలం అమ్మపాలెం వెళ్లింది. అక్కడ సుశీలను గమనించిన రౌడీషీటర్ ధరావత్ వినయ్ ఆమె దగ్గరకు వెళ్లాడు. తన కోరిక తీర్చాలని వేధింపులకు దిగాడు. సుశీల ప్రతిఘటించడంతో ఆమెపై దాడికి పాల్పడి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో మనస్తాపం చెందిన సుశీల ఇంటికి వచ్చిన తర్వాత ఉరేసుకుంది.వినయ్ వేధింపుల వల్లే తన భార్య ఆత్మహత్య చేసుకుందని సుశీల భర్త శివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే సుశీల మృతిపై ఆమె బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సుశీల ఒంటిపై గాయాలు ఉన్నాయని, శవపరీక్షలో వాటిని పరిగణనలోకి తీసుకోలేదని, ఉరేసుకుని మరణించిందని మాత్రమే వైద్యులు చెబుతున్నారని ఆరోపించారు. ఈ కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఆందోళనకు దిగారు.

# మా భూముల మాకే కావాలి



## అల్లిపురం దళిత రైతుల ఆవేదన

**టీ మీడియా, అక్టోబర్ 22, ఖమ్మం :** మా భూములు మాకే కావాలని, జీవనోపాధితో పాటు పిల్లల చదువుకు ఉపయోగపడుతున్న భూములను దేవుని ఆలయం పేరుతో బలవంతంగా లాక్కోవటం సరైంది కాదని ఖమ్మం అర్బన్, దంసలాపురం రెవిన్యూ, 15వ డివిజన్ అల్లిపురంకు చెందిన దళిత రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళితులు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ ధంసలాపురం రెవెన్యూ అల్లిపురం 15వ డివిజన్లోని సర్వే నెంబర్ 408 లో 15 ఎకరాల భూమిని వారసత్వంగా 12 మంది దళిత రైతులు సాగు చేసుకుంటున్నామన్నారు. పేద, అణగారిన దళిత వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం గత 60 సంవత్సరాల క్రితం భూమిలేని నిరుపేదలకు భూములను కేటాయించిందని, వారసత్వంగా వస్తున్న ఆ భూములకు పట్టా, పాస్ పుస్తకాలు కూడా ప్రభుత్వం కేటాయించిందని తెలియజేశారు. అట్టి భూమి తప్ప మాకు వేరే భూమి లేదన్నారు. వారసత్వంగా ఆ భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధితో పాటు పిల్లలను చదివించుకుంటున్నామని అన్నారు. తిరుమల తిరుపతి దేవాలయం పేరుతో సాగు చేసుకుంటున్న మా భూములను స్థానిక ప్రజా ప్రతినిధులు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ వైఖరిని మార్చుకొని దళితుల అభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. సాగు చేసుకుంటున్న మా భూములను బలవంతంగా లాక్కుంటే మాకు సావే చరణ్యం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విలేకరుల సమావేశంలో గద్దల రాంబాబు, గద్దల వెంకటరమణ, కొండ అమేల్యమ్మ, బర్ల రవి, బర్ల ఫ్రాన్సిస్, జొన్నలగడ్డ లలిత, ఆమడాల రోజమ్మ బర్ల కోటేష్, షేక్ మీరాబి, మద్దె పుల్లమ్మ, పి లలితమ్మ, గొర్రెముచ్చు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**టీ మీడియా, అక్టోబర్ 22, సింగరేణి (కారేపల్లి):** రైతుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని వైరా ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్ , ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.ఖమ్మం జిల్లా సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల శ్రీ



లక్ష్మీ ప్రియ కోటెక్స్ జిన్నింగ్ మిల్ నందు సెంట్రల్ కాటన్ కార్పొరేషన్ (సిసిఐ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పత్తి పండించిన రైతులు నష్టపోకుండా కేంద్రం నిర్ణయించిన మద్దతు ధరకు సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు జరుగుతుందని తెలిపారు. రైతులు ఎవరూ మధ్యవర్తులకు బలి కాకుండా నేరుగా సిసిఐ కేంద్రాలకు పత్తి తీసుకొని వచ్చి అమ్ముకోవాలని సూచించారు. ప్రతి పత్తి గింజ వెనుక రైతు చెమట చుక్కలున్నాయని, ప్రభుత్వాలు రైతుల శ్రమకు తగిన న్యాయం చేయాలని అభిప్రాయపడ్డారు. రైతులు ముందుగానే కిసాన్ కప్పాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని పత్తిని సీసీఐ కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.సిసిఐ కేంద్రాల ద్వారా పారదర్శకంగా కొనుగోలు జరగడం రైతులకు నమ్మకం కలిగిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై బైరు గోపి, వ్యవసాయ శాఖ అధికారులు ఏడిఏ కరుణశ్రీ, ఏఈఓలు , సిసిఐ ప్రతినిధులు, ఇల్లందు మార్కెట్ చైర్మన్ రాంబాబు, ఏఎంసి కార్యదర్శి నరేష్, సూపర్వైజర్ శ్రీనివాసరావు, ఏఎంసి సిబ్బంది , కాంగ్రెస్ నాయకులు తలారి చంద్ర ప్రకాష్, పగడాల మంజుల, ధరావత్ బద్రు నాయక్, అడ్డగోడ ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్ పై పోలీసుల దాడి

### - మత్తు టాబ్లెట్స్ విక్రయం -షాప్ యజమాని అరెస్ట్

**టీ మీడియా , అక్టోబర్ 22 , నల్లగొండ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్స్ విక్రయిస్తున్న మెడికల్ షాప్ పై యాంటీనార్కోటిక్స్ బ్యూరో, నల్లగొండ పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేశారు ఈ ఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకోగా,నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి వివరాలు వెల్లడించారు. నల్లగొండలోని మునుగోడు రోడ్ లో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, నల్లగొండ 1 టౌన్ పోలీసులు సంయుక్తంగా ఆదివారం మధ్యాహ్నం తనిఖీలు చేపట్టగా నల్లగొండకు చెందిన మహమ్మద్ జబీఉల్లాలి అనే వ్యక్తి వీరిని చూసి మోటర్ సైకిల్ పై పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నారు. అతడినితనిఖీ చేయగా మత్తు కలిగించే స్పాస్మోప్రాక్సీవాన్ ప్రెస్‌లి టాబ్లెట్స్ లభించాయి. అతడిని విచారించగా తొర్రూరులోని వెంకటరమణ మెడికల్ షాప్ నుంచి కొనుగోలు చేసినట్లులి తెలిపాడు. దీంతో తొర్రూరు చేరుకున్న నార్కోటిక్స్ బ్యూరో నల్లగొండ పోలీసులు వెంకటరమణ మెడికల్ షాప్ పై దాడిచేసి మత్తు మందు కలిగించే స్పాస్మో ప్రాక్సీవాన్ ప్రెస్, ట్రామడాల్ టాబ్లెట్స్ ను గుర్తించారులి ప్రిస్క్రిప్షన్ లేకుండానే విక్రయిస్తున్నట్లు గుర్తించి యజమాని దారం కృష్ణసాయినిలి అరెస్టు చేశారు మెత్తం 1296 స్పాస్మో ప్రాక్సీవాన్ ప్రెస్ టాబ్లెట్స్, 345 ట్రామడాల్ టాబ్లెట్స్ ఒక ఫోన్ స్వాధీనం చేసుకుని షాప్ ను సీజ్ చేశారుకృష్ణసాయి తన తండ్రి పేరిట షాప్ ను నడుపుతూ అధిక లాభాలు వచ్చేందుకు మత్తు టాబ్లెట్స్ విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని డీఎస్పీ తెలిపారు.



## పేదలకు గృహ వసతి కల్పన నా బాధ్యత

### -ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**టీ మీడియా , అక్టోబర్ 22 , కొత్తగూడెం :** పేదలకు గృహ వసతి కల్పించడం ప్రజా ప్రతినిధులుగా తమ బాధ్యత అని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాన్ని చివరి గడప వరకు అందించే బాధ్యత తనదేనని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం పాత కొత్తగూడెం దళితవాడలో ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ కుటుంబాలకు తలదాచుకునేందుకు పక్కా గృహాలు మంజూరు చేయిస్తానని ఆనాడు హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్నానని తెలిపారు.ప్రతి పేద కుటుంబం తలదాచుకునే సొంత ఇల్లు పొందే వరకు కృషిని కొనసాగిస్తానని, సొంతిల్లు నిర్మించి పేదలకు సామాజిక గౌరవాన్ని, విశ్వాసాన్ని నింపే దిశగా నిరంతరం శ్రమిస్తానని ఆయన తెలిపారు. నిర్మాణాలు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయించే బాధ్యత అధికారులదేనన్నారు. సంబంధిత బిల్లులు త్వరితగతిన జమ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, కోడి మల్లేష్, రామారావు, గడ్డం వెంకటేశ్వర్లు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, భవాని, అధికారులు రవికుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజన సంఘాల ర్యాలీ

### -కొమరం భీమ్ దాదా విగ్రహావిష్కరణ

**ఖమ్మం, అక్టోబర్ 22, టి మీడియా :** కొమరం భీమ్ జయంతోత్సవాల సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఖమ్మంలో బుధవారం జెడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నుండి లకారం ట్యాంక్‌బండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు.



అనంతరం లకారం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన కొమరం భీమ్ దాదా విగ్రహాన్ని జెఏసి ఛైర్మన్, 9 తెగల సమన్వయ కర్త చుంచు రామకృష్ణ ఆవిష్కరించారు. తొలుత అంబేద్కర్ సెంటర్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రారంభమైన ర్యాలీ పాత కలెక్టరేట్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్, మమత రోడ్ మీదుగా లకారం ట్యాంక్‌బండ్ వరకు సాగింది. ప్రదర్శన అగ్రభాగంలో ఆదివాసీ సంఘాల నేతలు ఉన్నారు. ఈ సందర్భగా ఆదివాసీల కొమ్ము నృత్యం, గిరిజనుల వేషదారణ అందరినీ ఆకట్టుకుంది. ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన కొమరం భీమ్ దాదా విగ్రహాన్ని జెఏసి ఛైర్మన్ రామకృష్ణ, 9 తెగల సమన్వయ కర్త ఆవిష్కరించారు. అనంతరం పక్కనే ఉన్న ఎన్‌టిఆర్ పార్కులో వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన సభలో రామకృష్ణతో పాటు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్‌కుమార్, ఏఐడబ్ల్యూసిపి ప్రధాన కార్యదర్శి పొడుగు సమ్మయ్య తదితరులు మాట్లాడారు. ఎస్‌టి జాబితా నుండి లంబాడీలను తొలగించాలని డిమాండ్ చేశారు. కోర్టులపై నమ్మకం ఉందని, త్వరలోనే తమకనుగుణంగా తీర్పు వస్తుందని అభిప్రాయపడ్డారు. ఎస్‌టి జాబితా నుండి లంబాడీలను తొలగించేంత వరకూ తమ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగులు, విద్యార్థులు, మహిళా సంఘం నాయకులు భారీగా పాల్గొన్నారు.



## రైతు సంఘం నేత
## మూడు శోభన్ కు మాతృ వియోగం

### నివాళులర్పించిన నేతలు

**టీ మీడియా, అక్టోబర్ 22,సింగరేణి(కారేపల్లి):** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ కు మాతృ వియోగం కలిగింది.శోభన్ స్వగ్రామం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి లో తల్లి మూడ్ జమ్లి(65) నివసిస్తుంది. మంగళవారం రాత్రి గుండెపోటు రావడంతో ఆమె మృతి చెందారు. జమ్లి కి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు మూడ్ శోభన్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సీపీఎం హోల్ టైమర్ గా హైదరాబాదులో పనిచేస్తున్నారు. రెండో కుమారుడు మూడ్ మోహన్ దేవదాయ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా చిన్న కుమారుడు రవి గ్రామంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నారు. జమ్లి మృతి విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నేతలు బుధవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శోభన్ రాష్ట్ర నేతగా ఎదగటంలో తల్లి జమ్లి తోడ్పాటు ఎంతో ఉంది. జమ్లి మృతదేహాన్ని కి నివాళ్లు అర్పించిన వారి లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, టి సాగర్, వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, కొండబోయిన నాగేశ్వరరావు, సుంకర్ సుధాకర్ ,మెరుగు రమణ, పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర నాయకులు బానోత్ బన్సీలాల్, సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు. కొక్కెరపాటి పుల్లయ్య, రేపాకుల శ్రీనివాస్, పిట్టల రవి, ఎస్ ఏ నబి, వైరామాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ తదితరులు ఉన్నారు.



### మరణించిన కుటుంబాలకు
# పీఎస్ఆర్ ట్రస్ట్ సాయం

**టీ మీడియా , అక్టోబర్ 22 , ఏదులాపురం :** మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఈ సాయం అందించారు.గత నెల సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 20 వరకు మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున సహాయం బుధవారం పంపిణీ చేశారు.జలగం నగర్, కేబిఆర్ నగర్, ఆర్టీసీ కాలనీ, పెద్దతండా, వరంగల్ క్రాస్ రోడ్, గుర్రాలపాడు, ఇందిరమ్మ కాలనీ, గుదిమళ్ల, తెల్దారుపల్లి, మద్దులపల్లి, బారుగూడెం, ఏదులాపురం, సూర్యనగర్, చిన్నతండా, సత్యనారాయణపురం, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో మొత్తం 37 కుటుంబాలు లబ్ధి పొందాయి.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రవాణా చెక్ పోస్ట్ మూసివేత

నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు చెక్ పోస్ట్ ను ఏపీ ప్రభుత్వం 2023 లోనే ఎత్తివేసింది. ప్రభుత్వ రవాణా శాఖ కమిషనర్ ఉత్తర్వులతో చెక్ పోస్ట్ ను మూసి వేసినట్లు ఎంవీఐ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు రవాణా శాఖ ద్వారా అందించిన సేవలను ఇకపై ఆన్ లైన్ లో పొందాలని తెలిపారు.



## మండల క్రీడల ఛాంపియన్ బాణాపురం

**టీ మీడియా ,అక్టోబర్ 22,ముదిగొండ** :స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ముదిగొండ 2025-26 మండల స్థాయి క్రీడా పోటీలు స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ క్రీడల్లో 14 పాఠశాలకు చెందిన క్రీడా జట్లు పాల్గొనడం జరిగింది. జడ్.పి. హెచ్.ఎస్ బాణాపురం పాఠశాల విద్యార్థులు కబడ్డీ, ఖో -ఖో, వాలీబాల్ క్రీడల్లో పాల్గొని అత్యంత ప్రతిభ చూపి 08 విభాగాల్లో పతకాలు సాధించి ముదిగొండ మండల క్రీడల ఓవరాల్ ఛాంపియన్ గా నిలవడం జరిగింది.

సినియర్ గర్ల్స్ ఖో -ఖో - విన్నర్సీనియర్ గర్ల్స్ వాలీబాల్ - విన్నర్ . లిజూనియర్ గర్ల్స్ ఖో -ఖో - రన్నర్.జూనియర్ గర్ల్స్ వాలీబాల్ - విన్నర్.జూనియర్ బాయ్స్ ఖో -ఖో - రన్నర్ బాయ్స్ వాలీబాల్ - విన్నర్ సీనియర్ బాయ్స్ ఖో -ఖో - విన్నర్ సీనియర్ బాయ్స్ వాలీబాల్ - రన్నర్ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముదిగొండ సబ్ ఇన్స్పెక్టర్ హరిత చీఫ్ గెస్ట్ గా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడలకు కన్వీనర్ వెంకటరామిరెడ్డి, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ (పి. డి) మరియు మండల పీ.డీలు పాల్గొనడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ వి. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం , గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి విజయాలు సాధించి పాఠశాలకు మరియు గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని వారు విద్యార్థులను ఆకాంక్షించారు.

### కొమరం భీమ్ జయంతి..



**టీ మీడియా , అక్టోబర్ 22 ,ములకలపల్లి :** ఆదివాసుల ఆరాధ్యుడు, గోండు బెబ్బులి, ఆదివాసీ జాతి నాయకుడు స్వర్గీయ కొమరం భీమ్ జయంతిని బుధవారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో నిర్వహించారు. తిమ్మంపేట గ్రామపంచాయతీలోని ఆదివాసీ యువత ఆధ్వర్యంలో ఆదివాసి జాతిజెండాను ఎగరావేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివాసీల కోసం ఆయన చేసిన ఉద్యమాన్ని, సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల యువత, పెద్దలు పాల్గొన్నారు.

## కండక్టర్ పై దాడిని ఖండించండి

**మజ్దూర్ యూనియన్ రీజినల్ కార్యదర్శి ఏ. కృష్ణ**

**టీ మీడియా, అక్టోబర్ 22 ,మణుగూరు:**భద్రాచలం బస్టాండ్ లో విధినిర్వహణలో ఉన్న కండక్టర్ బి ఉమామహేశ్వరావు పై జరిగిన దాడిని తెలంగాణా మజ్దూర్ యూనియన్ టీఎంయూ ఖమ్మం రీజినల్ కమిటీ తీవ్రంగా ఖండించింది. దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఖమ్మం రీజినల్ కార్యదర్శి ఏ. కృష్ణ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం విజయవంతం అవ్వడానికి ప్రధానంగా ఆర్టీసీలో డ్రైవర్ కండక్టర్లే కీలక పోషిస్తున్నారని అన్నారు ఈ సమయంలో పని భారంతో పాటు ప్రజల నుండి ఇబ్బందులు కూడా ఎన్నో ఎదుర్కొంటున్నారు.ఈ మధ్యకాలంలో దసరా దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణికులను చేరవేసే సమయంలో డ్రైవర్ కండక్టర్లకు మరియు ప్రయాణికులకు మధ్య తరచుగా వాగ్వి వాదాలు జరుగుతున్నాయి.. డ్రైవర్ కండక్టర్లు సమయస్ఫూర్తి ప్రదర్శిస్తూ ఓపికతో విధి చేస్తున్నారు ప్రయాణికులను ఫుట్ బోర్డు పై నిలబడవద్దని, అందరూ లోనికి రండి లేకపోతే,సాధ్యం కాకపోతే దిగిపోండి, అంటూ 50 మంది ఉండవలసిన బస్సులు 80 నుంచి 100 మంది వరకు ఎక్కించుకొని సర్వీసు చేస్తున్న విషయం మీ అందరికీ తెలిసిందే అన్నారు ఈ సమయములో ఓపిక లేని ప్రయాణికులు కండక్టర్లను డ్రైవర్లను దుర్భాషలాడడం దాడులు తరచు జరుగుతున్నాయన్నారు.భద్రాచలం బస్టాండ్ లో బి ఉమామహేశ్వరరావు అనే కండక్టర్ పై దాడి జరిగింది కూడా ఈ కోవకు చెందినది అన్నారు .ఖమ్మం నుండి భద్రాచలం వస్తున్న బస్సు పాల్వంచకు రాగానే పాల్వంచ బస్టాండ్ లో ప్రయాణికులు ఎక్కించుకొని కదులుతున్న సమయంలో ఫుట్ బోర్డుపై నిలబడ్డ ఇద్దరు మహిళలను పైకి రండి లేదా దిగిపోండి కింద పడతారు అని అన్నందుకు జరిగినటువంటి ఘటనను దృష్టిలో పెట్టుకొని భద్రాచలం బస్టాండ్ లో సదరు కండక్టర్ పై దాడి చేశారు.ఈ దుర్ఘటన పై సమగ్ర విచారణ జరిపి తక్షణమే దోషులను శిక్షించాలని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కండక్టర్ పై దాడిని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు.





## ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.**

**టీ మీడియా , అక్టోబర్ 22 , సూర్యాపేట** :ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చే పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నూతనంగా నియామకమైన వైద్యాధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతనంగా నియమితులైన డాక్టర్లకి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నియామకం అయిన వైద్యాధికారులు డాక్టర్ ఎస్ సాయి కృష్ణ,డాక్టర్ యన్ అమూల్య, డాక్టర్ బి ప్రణీత్ నాయక్,డాక్టర్ ప్రతిమలకు నియామక పత్రాలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పి కే నరసింహ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.



### దురాలవాట్లకు యువత దూరంగా ఉండాలి..

**-డీఎస్పీ రవీందర్ రెడ్డి**

**టీ మీడియా , అక్టోబర్ 22 ,మణుగూరు:**నేటి యువతీ, యువకులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని, ఫేస్ బుక్ , ఇన్స్టాగ్రామ్ , వాట్సప్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మణుగూరు సబ్ డివిజన్ డి.ఎస్.పి. బి రవీంద్రారెడ్డి యువతకు పిలుపునిచ్చారు. బుధవారం వివిధ కళాశాలలో బస్టాండ్ ల లో యువతకు అవగాహన చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక టెక్నాలజీని అభివృద్ధికి ఉపయోగించుకోవాలని, జీవితాన్ని విధ్వంసం చేసుకోవద్దని యువతను కోరారు మత్తు పానీయాలకుదూరంగా ఉండాలని యువతరానికి పిలుపునిచ్చారు. మణుగూరు సబ్ డివిజన్ లో యువత,మత్తు వ్యసనాల చెర నుండి రక్షించి, చైతన్య వంతమైన ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించాలన్న ఆలోచతో జిల్లాఎస్పీ రోహిత్ రాజ్ తలపెట్టిన కార్యక్రమాన్ని డీఎస్పీ రవీందర్ రెడ్డి ముందుకు ముందుకు తీసుకెళుతున్నారు. ఈ క్రమంలో పాఠశాలలో, కాలేజీల్లో ప్రధానంగా డ్రగ్స్ చైతన్యం పేరుతో ప్రజల్ని భాస్వామ్యం తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగానే నేడు మణుగూరు ఆర్.టి. సీ బస్ స్టాండ్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నగేష్ , తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప భక్త స్వాములు మాలధారణ

**టీ మీడియా , అక్టోబర్ 22 ,టేకులపల్లి :** కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా ఇల్లందు శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప దేవాలయం ప్రధాన అర్చకులు ప్రదీపన్ శర్మచే టేకులపల్లి శ్రీ కోదండ రామాలయం అయ్యప్ప పీఠం 39 మంది అయ్యప్ప భక్త స్వాములు బుధవారం మాల ధరించారు. రామాలయం ప్రధాన అర్చకులు శ్రీరంగం అజయ్ సాయి చక్రిచే రామాలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజ పీఠం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కన్నె, కత్తి, గంట, గద్ద, పేరు, గురుస్వాములు బాధవత్ మాన్సింగ్ స్వామి, బోడ మంగీలాల్ నాయక్ స్వామి, జయంత్ స్వామి, తేజవత్ కోటేష్ స్వామి, జాటోత్ శ్రీనివాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకొండి



**టీ మీడియా అక్టోబర్ 22 ముదిగొండ :** వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద వ్యవసాయ పనిముట్లు కావల్సిన రైతులు ధరఖాస్తు చేసుకోవలని మండల వ్యవసాయాధికారి ఎస్.సరిత తెలిపారు. ముదిగొండ లోని వ్యవసాయశాఖ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దరఖాస్తులను ఈనెల 24వ తేది లోపు తమ క్లస్టర్ పరిధిలో గల ఏఈఓ లకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా ఎస్ఎంఏఎం పథకం కింద బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, నాప్ సాక్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, ట్రాక్టర్ పనిముట్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లు, బ్రష్ కట్టర్లు, వరి గట్లు తయారు చేసే మిషన్, వరిగడ్డిమోపు తయారు చేయు యంత్రము సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయన్నారు. వీటికి గాను ముదిగొండ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు స్వీకరించబడును చిన్న సన్న కారు మరియు ఎస్సీ ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ మీద ఇవ్వబడును. రైతులు దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, పాస్ ఫోటోను జత చేయవలసిందిగా కోరారు. ట్రాక్టర్ పనిముట్లు కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, పాస్ ఫోటో తో పాటు ట్రాక్టర్ కాగితాలను జత చేయవల్సి ఉంటుందన్నారు.



## ముత్తారం-మున్నేరు బీటీ రోడ్డు

**- హర్షం వ్యక్తం చేసిన రైతులు**

**టీ మీడియా ,అక్టోబర్ 22, ముదిగొండ** :మండల పరిధిలోని ముత్తారం గ్రామం గల రైతుల పొలాలకు వెళ్లే రోడ్డు,ప్రజల పిలుపు,మల్లెల అజయ్ కృషి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చొరవతో మోక్షం కలిగి ఎన్నోనాళ్ళ కల నెరవేరింది. ముత్తారం ఎస్సీ కాలనీ నుండి మున్నేరు వరకు 2 కిలోమీటర్ల వ్యవది 2 కోట్ల 30 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. రైతుల ఇబ్బంది పడుతున్న తరుణంలో ఒకప్పుడు రైతులకు రోడ్డు ఇచ్చిన రైతు బత్తిని వెంకటేశ్వరరావు చేతుల మీదుగా రోడ్డు నిర్మాణ పనులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.ఈ రోడ్డు నిర్మాణంతో,రైతులతో పాటు, ముత్తారం రామాలయ ఆనవాలు కలిగిన జిలుగుల రాములవారు, ప్రతి సంవత్సరం మహాశివరాత్రి జరిగే శివుడు దేవాలయం, శ్రావణమాసంలో గ్రామ ప్రజలు భక్తితో మొక్కే గురజాలమ్మ దేవాలయం,ఉండటంతో ప్రజలకు ఈ రోడ్డుతో సులువైన మార్గం రానన్నది.ప్రారంభ పనుల్లో భాగంగా చిరకాల కల నెరవేరుతున్న తరుణంలో రోడ్డుపై చొరవ చూపిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు, గ్రామ నాయకులకు ప్రజలు హర్షం తో పాటు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ బాబురామ్ రెడ్డి,మల్లెల అజయ్,నేలవెల్లి మదనయ్యా, మాజీ సర్పంచ్ తాళ్ల నాగయ్యా, తుళ్లూరు జీవన్,ఊటుకూరి వెంకటేశ్వరరావు,పొదిల తిరపయ్యా, కాకి వీరభద్రం,లంజపల్లి బుచ్చయ్యా, కొప్పుల రామయ్యా,లంజపల్లి బాబు,లంజపల్లి బాబు,కాలపొంగు శ్రీను, కొప్పుల ఉపేందర్,లంజపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా , అక్టోబర్ 22 ,టేకులపల్లి :** టేకులపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్దిదారులకు అందజేశారు. ఇప్పటివరకు మంజూరీ ఐన ఆరుగురు లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్రం, కాంగ్రెస్ నాయకులూ ఈది గణేష్, బండ్ల రజిని, శ్రీనివాసరాజు, ఆర్ఐ లు, తహశీల్ధార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

